# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 05 ఏప్రిల్, 2026 | పేజీలు : 08


## నరేందర్ రెడ్డికి నివాళులు అర్పించిన ఎంపి కావ్య, ఎమ్మెల్యే కడియం



**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతకుంట్ల నరేందర్ రెడ్డి పెద్ద కర్మ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నరేందర్ రెడ్డితో ఉన్న అనుబంధాన్ని ఎంపీ డాక్టర్ కడియం కావ్య గుర్తు చేసుకున్నారు. తండ్రి సామానులైన నరేందర్ రెడ్డి గారిని కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఎల్లప్పుడూ నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించే నాయకుడు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి పెద్ద అన్నలా ఉండే నరేందర్ రెడ్డి మన మధ్య లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి, నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. నరేందర్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, కౌన్సిలర్లు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

### కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**ప్రజాపక్షం/హనుమకొండ:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 6 నుండి 11 వరకు ఆరోగ్య వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆరోగ్య వారోత్సవాల నిర్వహణకు సంబంధించి సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఆరోగ్య వారోత్సవాల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో ఆరోగ్య వారోత్సవాలను పురస్కరించుకొని వారం రోజులపాటు ఆరోగ్యానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 6 వ తేదీన ఫుడ్ సేఫ్టీ ఆహార భద్రతపై దృష్టి పెట్టి ఆహార కల్తీ వల్ల వచ్చే జబ్బుల గురించి అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. పబ్లిక్ గార్డెన్ నుండి ఐడిఓసి వరకు "ఈట్ రైట్ వాక్" నిర్వహించాలన్నారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో పనిచేసే ఫుడ్ హాండ్లర్స్ కుక్స్ కి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. స్ట్రీట్ వెండర్స్ కి గుర్తింపు పత్రం, శిక్షణ ఇవ్వాలన్నారు. 7వ తేదీన న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. 8వ తేదీన సురక్షిత మాతృత్వ దినోత్సవం సందర్భంగా గర్భిణీల చెకప్, సి సెక్షన్, హై రిస్క్ ప్రెగ్నెన్సీ, లింగ నిర్ధారణ చట్టం గురించి వివిధ భాగస్వాముల తో కలెక్టరేట్‌లో వర్క్ షాప్ నిర్వహించాలని సూచించారు. 9వ తేదీ న ఎయిడ్స్ అవేర్నెస్ రెడ్ రన్ వాక్ టిబి/హెచ్ఐవి హై రిస్క్ గ్రామాల్లో స్క్రీనింగ్, హెచ్ఐవి బాధిత పిల్లలకు పోషకాహార పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు.10 వ తేదీ న హోమియోపతి అండ్ ఆయుష్ డే సందర్భంగా జిల్లా కేంద్రాల్లో యోగా డిమానిస్ట్రేషన్ ,హోమియోపతి మెడికల్ క్యాంపు నిర్వహించాలని పేర్కొన్నారు. 11వ తేదీన డ్రగ్ నియంత్రణ విభాగం ద్వారా ప్రజలకు మందుల వినియోగంపై అవగాహన, డ్రగ్ అబ్యుస్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాన్నారు. వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలకు సంబంధించిన వివిధ అంశాలను వివిధ విభాగాల బాధ్యతలను డిఎంహెచ్ఓ వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, ఏసిపి నరసింహారావు, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, ఎంజీఎం ఆర్ఎంవో డాక్టర్ రఘునాథ్, డాక్టర్ మధుకర్ యాదవ్, డిస్ట్రిక్ట్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బ్రహ్మాజీ, గర్ల్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సునీత, అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్ యాదవ్,, డెమో వి అశోక్ రెడ్డి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ స్వప్న మాధురి, ఆయుష్ డిపిఓ భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మా జ్యోతి బా పూలే

# పాఠశాల తనిఖీ



**ప్రజాపక్షం/గణపురం:** శనివారం గణపురం మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మెనూ అమలు, గ్యాస్ సరఫరా, సౌకర్యాలు తదితర అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. హలో స్టూడెంట్స్ ఎలా ఉన్నారు,పరీక్షలు ఎలా వ్రాస్తున్నారు, ఇప్పటికే 5 పరీక్షలు పూర్తయ్యాయి, ఇంకా రెండు పరీక్షలు మిగిలి ఉన్నాయి. మీరు ఎలా ప్రిపేర్ అవుతున్నారు అంటూ విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు సూచనలు చేస్తూ మంచిగా చదువుకోవాలి, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. ఈ పాఠశాలలో మీది మొదటి బ్యాచ్ కాబట్టి మీ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి. ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ కలెక్టర్ బెస్ట్ విషెస్ తెలిపారు. ప్రహరీ, సిసి కెమెరాలు, డిజిటల్ తరగతులు, డైనింగ్ హాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి ఇందిర, రాజేందర్, స్వప్న పాల్గొన్నారు.

# నాంచారమ్మ జాతరకు సౌకర్యాలు కల్పించాలి

### కలెక్టర్ టిఎస్ దివాకరకు వినతిపత్రం సమర్పించిన లోకిని రాజు

**ప్రజాపక్షం/ములుగు:** వెంకటాపూర్ మండలంలోని రామానుజాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో మే ఒకటి నుండి జరిగబోయే నాంచారమ్మ జాతరకు మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకరకు శనివారం ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో లోకిని రాజు మాట్లాడారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంతో పాటు 800 సంవత్సరాల క్రితం కాకతీయ రాజుల కాలంలో నిర్మించబడిన నాంచారమ్మ ఆలయం(పంచ కూటాలయం) నేటి పాలకుల నిర్లక్ష్యానికి శిథిలావస్థలో ఉందన్నారు. 2017 సంవత్సరం నుండి తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతరకు ఇప్పటి వరకు తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ, ములుగు జిల్లా కమిటీ సహకారంతో ప్రతి సంవత్సరం వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈసారి జాతరకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించేలా జిల్లా కలెక్టర్, ఐటిడిఏ అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. రోడ్డు మార్గం, విద్యుత్, త్రాగునీరు, పారిశుధ్యం, పార్కింగ్ వంటి ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ పౌర్ణమి వచ్చే నెల మే 1న జరిగే నాంచారమ్మ జాతరకు కుల మతాలకు అతీతంగా వేలాది భక్తులు తరలి వస్తున్నారని అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి కూడా ఎరుకల కులస్తులు తరలివచ్చి నాంచారమ్మను దర్శించుకుంటున్నారని అన్నారు. ఆదివాసీ ఎరుకల జాతి ఆత్మగౌరవాన్ని, ఉనికిని చాటేలా జాతరను నిర్వహించేందుకు ఎరుకల కులస్తులు ఐక్యంగా కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనేటి రాజు, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేష్,న ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లకొండ ఎల్లస్వామి, మహిళ జిల్లా అధ్యక్షురాలు పాలకుర్తి ప్రమీల, జిల్లా నాయకులు జగన్నాథం రాంబాబు, జగన్నాథం సాగర్, కూరాకుల సారమ్మ, దేవరాయ కృష్ణ, దేవరాయ రేణుక, పాలకుర్తి విజయ, వెంకటేష్, పల్లకొండ వెన్నెల, పాల్గొన్నారు.



## తల్లిదండ్రులు పిల్లలపై జాగ్రత్త వహించాలి



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** వేసవికాలం సెలవుల దృష్ట్యా తల్లిదండ్రులు పిల్లలను చెరువుల దగ్గరికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ అబ్బయ్య, ఎస్ఐ శ్రీదేవి అన్నారు. వరంగల్ సీపీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో పెద్ద చెరువు, గొల్లకుంట చెరువు వద్ద గ్రామస్థులకు అవగాహన కల్పించారు. హెచ్చరిక బోర్డులను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతదూ తల్లిదండ్రులు పిల్లలని చెరువుల వెంబడి వెళ్లకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## యువత చెడు అలవాట్లు మనాలి




**ప్రజాపక్షం/మంగపేట :**యువకులు చెడు వ్యాసనాలు డ్రగ్స్ మద్యం పేకాట ఆన్లైన్ గేమ్ బెట్టింగ్ లు మనాలి మంచి మార్గం ఎంచుకోవాలని ఎస్ఐ టీవీ ఆర్ సూరి అన్నారు మండలంలోని తోడ్యాల గ్రామ యువకులకు శుక్రవారం హోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎస్ఐ టీవీఆర్ సూరి చేతుల మీదుగా వాలీబాల్ కిట్ అందజేశారు ఈ సందర్భంగా ఎస్ఐ సూరి గ్రామ యువకులను ఉద్దేచించి మాట్లాడుతూ, క్రీడలు మానసికొల్లాసానికి దోహధపడతాయి అసాంఘీక కార్యకలాపాలకు యువత దూరంగా ఉండాలి డ్రగ్స్ గంజాయి మత్తుపదార్దాలను సమాజం నుండి తరిమికొట్టండంలో యువత ముందు ఉంటూ మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హోప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఖలీద్, జనరల్ సెక్రటరి సయ్యద్ పయాజ్, సుంకోజు ప్రశాంత్, సాయి గణేష్, బాలు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## మీసేవ నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**భూపాలపల్లి మండలంలో మీసేవ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధన అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని భూపాలపల్లి తహసిల్దార్ వై.శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. నిబంధనలు పాటించకుండా అక్రమాలకు పాల్పడిన మంజునగర్ లోని సంతోష్ కమ్యూనికేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రద్దు చేయడం జరిగిందని అన్నారు. మీసేవ నిర్వాహలపై కేసు నమోదు కూడా చేయడం జరిగిందని తెలిపారు. మీసేవ కేంద్రాల ద్వారా వస్తున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని, దరఖాస్తులకు కావలసిన సంబంధిత ధ్రువీకరణ పత్రాలు అన్నీ ఉంటేనే మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేయాలని సూచించారు.

## జబర్ధస్తకు ఎంపికైన రాములపల్లి యువకుడు బత్తిరి రాజు



**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండలంలోని కన్నూర్ గ్రామ పరిధీలోని రాములపల్లి గ్రామానికి చెందిన యువకుడు ఆడెపు రాజు(బిత్తిరి రాజు క్రియేషన్స్) ప్రముఖ కామెడీ షో జబర్దస్తకు ఎంపిక అవ్వడం జరిగింది. ఆడెపు రాజు, సంపత్ రాణి దంపతుల కుమారుడు. మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన రాజు, ఎంఏ ఇంగ్లీష్ విద్యను పూర్తి చేసి సినిమాల పై ఆకస్తితో వినోద రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నం ప్రారంభించాడు. 2020 కరోనా సమయంలో బిత్తిరి రాజు క్రియేషన్స్ పేరుతో యూట్యూబ్ ఛానల్ ప్రారంభించి తనలోని నటన, కామెడీ ప్రతిభను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు పరిచయం చేశాడు. సినిమా లపై ఉన్న మక్కువతో తనదైన శైలిలో పలు షార్ట్ ఫిలిమ్స్ రూపొందిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ముఖ్యంగా 70 ఏళ్ళ వయస్సు ఉన్న తన నాయనమ్మ సూపర్ సూరవ్వతో కలిసి చేసిన వీడియోలు సోషల్ మీడియాలో విశేష ఆదరణ పొందాయి. యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్ వేదికలలో మిలియన్ల వ్యూస్ రూపొందించి లక్షలాది అభిమానులను సంపాదించుకున్న రాజు, కామెడీయన్ కావాలన్న లక్ష్యంతో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నాడు. ఐదేళ్ళపాటు కష్టపడి తన ప్రతిభను నిరూపించుకున్న అనంతరం ప్రముఖ కామెడీ షో జబర్దస్త కు ఎంపిక కావడం అతని కృషికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా రాజు తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ యువతకు ఆడెపు రాజు ఆదర్శంగా నిలుస్తున్నాడని గ్రామపెద్దలు పేర్కొన్నారు. రాజును స్ఫూర్తిగా తీసుకోని యువత మార్గాలు ఎంచుకోవాలని పలువురు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## కృత్రిమ మేధ దిశగా విద్యుత్ రంగంలో డిజిటల్ విప్లవం




**ప్రజాపక్షం/హనుమకొండ :** విద్యుత్ రంగంలో సాంకేతిక పరిణామాలు వేగంగా మారుతున్న నేపథ్యంలో, సంప్రదాయ టైప్‌రైటింగ్ నుంచి కృత్రిమ మేధ (ఏఐ) వరకు ప్రయాణం సంస్థల పనితీరును పూర్తిగా మార్చివేస్తోందని ఇంధన శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు.శనివారం హన్మకొండ నక్కలగుట్ట లోని విద్యుత్ భవన్‌లో సంస్థ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన "ఏ.ఐ హ్యాకథాన్" పై అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఇంధన శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, తెలంగాణా రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ ముషారఫ్ ఫారూఖీ పాల్గొన్నారు . వివిధ విభాగాల్లో ఇప్పటికే చేపడుతున్న డిజిటల్ చర్యలు, భవిష్యత్‌లో అమలు చేయనున్న ఏఐ ఆధారిత పరిష్కారాలను నవీన్ మిట్టల్ సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రెండు మూడు రోజులు పట్టే పనులను కేవలం 10 నిమిషాల్లో పూర్తి చేయగలిగే శక్తి ఏఐ సాంకేతికతలో ఉందన్నారు.ఇది మనిషి సృష్టించిన అద్భుతమని, దీనిని సక్రమంగా వినియోగిస్తే సంస్థల పనితీరులో విప్లవాత్మక మార్పులు సాధ్యమని పేర్కొన్నారు. ప్రతి విభాగం తమ అవసరాలకు అనుగుణంగా ఏఐని మలుచుకొని వినియోగిస్తే అధిక ఫలితాలు సాధించవచ్చని సూచించారు. నిర్వహణ పద్ధతులను, అనుసరిస్తున్న విధానాలను, వోల్టేజి స్థాయిలు, తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు వి. మోహన్ రావు, వి. తిరుపతి రెడ్డి, టి. మధుసూదన్, సి. ప్రభాకర్, సిఈలు తిరుమల్ రావు, రాజు చౌహాన్, సురేందర్, వెంకట రమణ, మాధవ రావు, అన్నపూర్ణ , సి.జియంలు రవీంద్రనాథ్ , కిషన్ , సి.ఈ ట్రాన్స్కో శ్రీరామ్ కుమార్ , మహేష్ , జాయింట్ సెక్రెటరి రమేష్ , జియంలు సామ్య నాయక్ , వేణు మాధవ్ , వెంకట కృష్ణ , వేణు బాబాయ్ , కళాధర్ రెడ్డి , వేణు బాబు, ప్రభావతి , హేమంత్ కుమార్, కృష్ణ మోహన్ , శ్రీనివాస్ , నాగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లక్కపేటలో గృహ ప్రవేశానికి హాజరైన ఇనగాల



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండలం మలక్ పేట కు చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు బండారి శివ కుమార్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, రిబ్బన్ కట్ చేసి గృహా ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా శివ కుమార్ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇనుగాల మాట్లాడుతూ కష్టపడి పనిచేసే యువ నాయకులకు, కార్యకర్తలకు ఇందిరమ్మ ప్రభుత్వం అండగా ఉంటుందని, పేదల సొంతింటి కల సాకారం చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## "రన్ ఫర్ జీసస్ లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రపంచ శాంతి, మానవాళి మనుగడ కోసం నిర్వహించిన "రన్ ఫర్ జీసస్" కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. వరంగల్ త్రీ నగరాల పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆరోగ్యం, ఆధ్యాత్మికత కలగలిపిన ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ప్రజల్లో మంచి చైతన్యం తీసుకువస్తుందని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్లు, క్రైస్తవ సంఘ సభ్యులు, యువత పాల్గొన్నారు.

## పాడే మోసిన దామెర ఎస్సై కొంక అశోక్

**ప్రజాపక్షం /నడికూడ :** హనుమకొండ జిల్లా దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో గల నడికూడ మండలం పరిధిలోని కంఠాత్మకూర్ గ్రామానికి చెందిన కుమ్మరి అన్వేష్ భార్య కుమ్మరి నీత వయస్సు 23 సంవత్సరాలు కాగా అనారోగ్యంతో చనిపోయారు. సమాచారం అందుకున్న దామెర ఎస్సై కొంక అశోక్ అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోసి తన మంచి మనసు చాటుకున్నారు.తనతోపాటు గ్రామ సర్పంచ్ కొంగంటి తిరుపతి,గ్రామ ప్రజలు అంత్యక్రియలో పాల్గొన్నారు.

## ప్రజలకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన రమేష్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ఏసుక్రీస్తు మరణం తర్వాత మూడవ రోజు తిరిగి లేచిన పునర్థానము సందర్భంగా క్రైస్తవులు జరుపుకునే ప్రతి ముఖ్యమైన, ఆనందకరమైన పండుగ ఈస్టర్ అని అల్వాల రమేష్ జనగామ జిల్లా, మండల ప్రజలకు ఈస్టర్ శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈస్టర్‌కు ముందు 40 రోజుల పాటు ఉపవాసం ప్రార్థనలతో కూడిన పశ్చాత్తాప సమయాన్ని పాటిస్తారన్నారు. ఈ పండుగ ప్రపంచ వ్యాప్తంగా, ముఖ్యంగా భారతదేశంలో ఎక్కువ ఈస్టర్ పండుగను జరుపుకుంటారన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు చిరస్మరణీయం - డా. చంద్రశేఖర్ ఆర్య

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** లయన్స్ క్లబ్ సేవలు చిరస్మరణీయమని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా. చంద్రశేఖర్ ఆర్య అన్నారు. శనివారం లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్‌కు డిస్ట్రిక్ట్ గవర్నర్ డిస్ట్రిక్ట్ లయన్ క్లబ్ ఆఫ్ జఫర్‌గడ్ సర్వీస్ యాక్టివిటీలో భాగంగా పర్మినెంట్ ప్రాజెక్టు కింద బాడీ ఫ్రీజర్‌ను లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, లయన్స్ ప్రతినిధుల సహాయంతో తీసుకురావడం జరిగింది. అదేవిధంగా జఫర్‌గడ్ ముఖ్య కూడలిలో డిస్ట్రిక్ట్ 320 ఎఫ్ జిల్లా గవర్నర్‌చే చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. సర్పంచ్ కుల్ల మోహన్, ఉప సర్పంచ్ కొత్వాల్ కుమార్ సమక్షంలో పంచాయితికి అందించడం జరిగింది. అదేవిదంగా జఫర్‌గడ్ కూడలిలో చలివేంద్రాన్ని దాత లయన్ మెరుగు రాజు సహకారంతో ఏర్పాటుచేయడం జరిగింది. అదేవిధంగా గరవ్నర్ చేతుల మీదుగా నరసింహారెడ్డి సహకారంతో జఫర్‌గడ్ హమాలీలకు దుప్పట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మొక్కల భాస్కర్‌రెడ్డి లయన్స్‌క్లబ్‌లో కొత్త సభ్యునిగా జాయిన్ కావడం జరుగగా గవర్నర్ చేతుల మీదుగా సర్టిపికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ వైస్ గవర్నర్ నరహరి, సుధాకర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ బాధ్యులు హరికిషన్‌రెడ్డి, సంయుక్త, శివశంకర్, ప్రమోద్, కరుణాకర్‌రెడ్డి, సెక్రటరీ యుగందర్, ట్రెజరర్ బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా మాక్ పార్లమెంట్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** విద్యార్థులలో ప్రజాస్వామ్య విలువలు,




పార్లమెంటరీ విధానాలపై అవగాహన పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ కార్యక్రమం ఉపయోగపడుతుందని ప్రధానోపాధ్యాయులు కనకయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని పీఎంశ్రీ జెడ్పీహెచ్‌ఎస్ ధర్మకంచ పాఠశాలలో మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో విద్యార్థులు సభాపతి, ప్రధానమంత్రి, మంత్రులు, ప్రతిపక్ష నాయకులు, సభ్యులుగా పాత్రలను పోషిస్తూ పార్లమెంట్ సమావేశం జరిగే విధానాన్ని అద్భుతంగా ప్రదర్శించారన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, వక్తృత్వ నైపుణ్యం, సామాజిక బాధ్యత పెంపొందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ద్విచక్ర హనదారులకు హెల్మెట్ తప్పనిసరి

**ప్రజాపక్షం/గూడూరు:** ఎవరైనా పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 100 కు డయల్ చేసి సమాచారం అందించాలని ద్విచక్ర వాహనదారులు క్రమం తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని గూడూరు సిఐ వర్సు వినయ్ కుమార్ తెలిపారు. మండలంలోని పోనుగోడు గాజులగట్టు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచిస్తూ వాటి ద్వారా నేరాలను అరికట్టడంలో సహాయం కలుగుతుందని పేర్కోన్నారు.అలాగే రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అవగాహన కల్పిస్తామని చేప్పారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడుతూ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి లేదా ఇతర నిషేధిత వస్తువుల విక్రయం వినియోగంపై సమాచారం అందించిన వారిని గోప్యంగా ఉంచుతూ విక్రయం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చారించారు. ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన సృష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఎస్సై గిరిధర్ రెడ్డి పోలీసులు పాల్గోన్నారు.

## గణన 2027లో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలి

**ప్రజాపక్షం/గూడూరు:** రాబోయే జనగణన 2027 కార్యక్రమంలో సూపర్వైజర్లు ఎన్యమరేటర్ల నియామకాల్లో స్థానికతకు సీనియారిటీకి ప్రాధాన్యం కల్పించాలని కోరుతూ టీఎస్‌యుటిఎఫ్ గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల తహశిల్ధార్ మండల విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్బంగా సంఘం ప్రతినిధులు దుబ్బకట్ల రమేష్ గంధం స్వామినాథం దనసరి రమేష్ సదరం దేవేందర్ గుగ్గల సమ్మయ్య కోటిలింగం మాట్లాడుతూ జనగణన ప్రక్రియలో పనిచేసే సిబ్బంది నియామకంలో పారదర్శకత పాటించాలని కల్పించడం ద్వారా పనితీరు మరింత సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు.బాలింతలు పాలిచ్చే తల్లులు దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు అలాగే 75 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు వారి అభ్యర్థన మేరకు విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని అధికారులను వారు కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## నిషేదిత గడ్డి మందు పారాక్వాట్ విక్రయంపై నిషేదం

**ప్రజాపక్షం/కాటారం:** నిషేదిత గడ్డిమందు పారాక్వాట్ పై ప్రభుత్వం నిషేదం విధించిందని మండల వ్యవసాయ అధికారిణి పూర్ణిమ హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మందు విక్రయాలపై 60 రోజుల నిషేదం విధించబడిందని అన్నారు. ఇటీవల కాలంలో పారాక్వాట్ వాడకం వల్ల పంటలు, మట్టి నాణ్యతపై తీవ్ర ప్రభావం చూపుతుందని దీంతో పాటు రైతుల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. నిషేదిత పారాక్వాట్ వాడినట్లు తెలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యవసాయ అధికారులు గ్రామస్థాయిలో తనిఖీలు చేపట్టి నిషేదిత మందుల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. రైతులు అప్రమత్తంగా ఉండి అనుమతించబడ్డ మందులను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. అదేవిధంగా రైతుల ఆరోగ్యం,పర్యావరణ రక్షణకు ప్రభుత్వం ద్వారా తీసుకున్న నిర్ణయానికి సహాకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## కేటాయించిన స్థానాల్లో విధుల్లో చేరాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** జిల్లాలో తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు తమకు కేటాయించిన కొత్త స్థానాల్లో విధుల్లో చేరాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విధుల్లో చేరిన వెంటనే సంబంధిత చేరిక నివేదికలను సమర్పించాలని స్పష్టంచేశారు. అధికారులు విధుల్లో చేరడంలో ఆలస్యం చేయకుండా, ప్రభుత్వ పరిపాలనా పనులు నిరంతరంగా సాగేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నూతన తహసిల్దార్లు వీరే పి.లక్ష్మి రాజయ్య భూపాలపల్లి తాసిల్దార్ గా, వై.శ్రీనివాసులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి, ఎన్ హేమ గోరు కొత్తపల్లి తాసిల్దారుగా, విజయలక్ష్మి సబ్ కలెక్టర్ కార్యాలయానికి, ఎం సత్యనారాయణ స్వామి మహాదేవపూర్ తహసిల్దార్ గా, వై రామారావు భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయానికి, రేపల్లి రాజేశ్వరరావు పలివెల మండల తహసిల్దారుగా, వసంతరావు చిట్యాల మండల తాసిల్దార్ గా, స్వరూప రాణి మండల తాసిల్దారుగా , అడ్లూరి రాజేశ్వరరావు గణపురం మండల తహసిల్దార్ గా, ఎం.అనిల్ తాసిల్దార్ చిట్యాల గా, ఇమామ్ బాబా షేక్ నాయబ్ తాసిల్దార్ మహాముత్తారం గా, డి.సందీప్ మలహర్ మండల నాయబ్ తహసిల్దార్ గా బదిలీలయ్యారు.

## యువత స్వయం ఉపాధి మార్గాలు ఎంచుకోవాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** యువకులు తనకు నచ్చిన రంగంలో స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. శనివారం భూపాలపల్లి పట్టణంలో బొల్లేపల్లి సతీష్ కుమార్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఎస్ఎల్ఎన్ డిజిటల్ ప్రింటింగ్ ఫ్లక్స్ ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికతతో ముందుకు వస్తున్న డిజిటల్ ప్రింటింగ్ రంగం యువతకు మంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు. కొత్త వ్యాపారాలను ప్రోత్సహించడం ద్వారా ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. స్థానిక యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలని,ఇలాంటి సంస్థలు మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వ్యాపారాన్ని ప్రారంభించిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

## పాఠశాలలు ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/కాటారం:** విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులపై జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేసారు.శనివారం మండలంలోని గంగారం గ్రామంలో తెలంగాణ మోడల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహిచారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు.విధులపట్ల ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలుసుకున్న కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న భోజన మెనూను తెలుసుకున్నారు.అనంతరం క్రాటారం పాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,మండలంలోని చిదినేపల్లి హెల్త్ సబ్ సెంటర్‌ను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు ఎన్‌సిడి స్క్రీనింగ్,హెచ్‌పివి వ్యాక్సినేషన్ పరిస్థితిని పరిశీలించారు.రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు.అనంతరం కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించి శిక్షణ పొందుతున్న విరితో మాట్లాడి శిక్షణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైద్యురాలు మౌనిక,ఎంపిఓ వీరస్వామి,సర్పంచ్‌లు,గ్రామపంచాయితీ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడపిల్లలను రక్షించుకుందాం

**ప్రజాపక్షం/వేలేరు :** ఆరోగ్య వంతురాలైన మహిళలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని భారతదేశంలో జాతీయ హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమంలో బాగంగా హ్యూమన్ పాపిల్లోమా వైరస్(హెచ్‌పివి)గర్భాశయ క్యాన్సర్(సర్వికల్ క్యాన్సర్)కొన్ని ఇతర క్యాన్సర్లకు కారణమయ్యే వైరస్ సోకకుండా రక్షించే అత్యంత సురక్షితమైన టీకా,ఇది 14,15 సంవత్సరాల వయసు గల ఆడ పిల్లలకు ఇదిబాగా పనిచేస్తుందని హనుమకొండ జిల్లా వైద్యరోగ్యశాఖ అధికారి డా,అప్పయ్య అన్నారు.శనివారం వేలేరు మండలంలోని గొల్లకిష్టంపల్లి గ్రామశివారులోని కస్తూర్బాగాంధి బాలికల పాఠశాలలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్రవంతి ఆద్వర్యంలో వేలేరు ప్రాథమికఆరోగ్యశాఖ వైద్యాధికారి డా,నవీనకుమార్ వైద్య సిబ్బందితో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅథిధిగా హాజరై పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజన అనంతరం 14,15 సంవత్సరాల బాలికలకు భారతదేశ ప్రభుత్వం గార్డసిల్ వ్యాక్సిన్ ను ఉచితంగా హెచ్‌పివి టీకా ఇంజక్షన్‌లు వేస్తున్నారని డా,అప్పయ్య అన్నారు హెచ్‌పివి వ్యాక్సిన్ టీకా వలన కలిగే ప్రయోజనాలు గర్భాశయ క్యాన్సర్,యోని,వల్వర్,గొంతు క్యాన్సర్‌ల నుండి రక్షణ కల్పిస్తుందని అన్నారు ఇది కొందరు నిపుణులు ప్రైవేట్ సంస్థలు ప్రయోగాలు చేశాయని ఇప్పుడు భారత దేశంలో ఈహెచ్‌పివి వ్యాక్సిన్ ఇంజెక్షన్‌లు ఇచ్చి క్యాన్సర్ బారిన పడకుండా చేయడం జరుగుతోంది కనుక వ్యాధి వచ్చిన తరువాత బాధపడటం కంటే వ్యాధిరాక ముందే నివారించడం మంచి ఉద్దేశం కనుక సోమవారం నుండి మన వేలేరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో హెచ్‌పివి ఇంజక్షన్ టీకా అందుబాటులో ఉంటుంది కనుక అర్హులైన బాలికలకు టీకా వేయించి దేశభవిష్యత్తును కాపాడుదాం అని తెలిపారు కార్యక్రమంలో కెజిబివి స్పెషల్ ఆఫీసర్ కె స్రవంతి,హనుమకొండ జిల్లా వైద్యరోగ్యశాఖ అధికారిడా,అప్పయ్య,వేలేరు పిహెచ్‌సి వైద్యాధికారి డా,నవీన్ కుమార్,ఫార్మసిస్టు ఆఫీసర్ అనిత,హెచ్‌వి ప్రభావతి,గ్రామసర్పంచ్ బత్తుల శ్రీనివాస్,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల విమర్శలు వారి అభద్రతా భావానికి నిదర్శనం

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** కాంగ్రెస్ నాయకుల విమర్శల వారి అభద్రతా భావానికి నిదర్శనం అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లకావత్ నాయక్ అన్నారు నరసింహనాయక్ మాట్లాడుతూ మేడారం పూజారి సిద్ధబోయిన రమేష్ కుటాంబాన్ని మానవతా దృక్పథంతో పరామర్శించిన ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మ ణ్ బాబు పై కాంగ్రెస్ నాయకులు అనవసర విమర్శలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు మేడారం జాతరలో జరిగిన ఘటనలో ఒక చిన్నారి అంగవైకల్యం పొందిన నేపథ్యంలో ఆ కుటాంబాన్ని పరామర్శించడం పూర్తిగా మానవతా దృక్పథంతోనే జరిగిందని స్పష్టం చేశారు. దీనిని కూడా రాజకీయంగా మలచడం కాంగ్రెస్ నాయకుల అనారోగ్యకరమైన రాజకీయాలకు నిదర్శమని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ దృష్టి పెట్టకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేవలం విమర్శలకే పరిమితమైతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## కాంగ్రెస్ నాయకుల విమర్శలు వారి అభద్రతా భావానికి నిదర్శనం

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** కాంగ్రెస్ నాయకుల విమర్శల వారి అభద్రతా భావానికి నిదర్శనం అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లకావత్ నాయక్ అన్నారు నరసింహనాయక్ మాట్లాడుతూ మేడారం పూజారి సిద్ధబోయిన రమేష్ కుటాంబాన్ని మానవతా దృక్పథంతో పరామర్శించిన ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మ ణ్ బాబు పై కాంగ్రెస్ నాయకులు అనవసర విమర్శలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు మేడారం జాతరలో జరిగిన ఘటనలో ఒక చిన్నారి అంగవైకల్యం పొందిన నేపథ్యంలో ఆ కుటాంబాన్ని పరామర్శించడం పూర్తిగా మానవతా దృక్పథంతోనే జరిగిందని స్పష్టం చేశారు దీనిని కూడా రాజకీయంగా మలచడం కాంగ్రెస్ నాయకుల అనారోగ్యకరమైన రాజకీయాలకు నిదర్శమని విమర్శించారు జిల్లాలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ నిరుపేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ లక్ష్మ న్ బాబు ప్రజలతో మమేకమవుతున్నారని కొనియాడారు.

## మన ప్రాణాలు మన కుటాంబానికి ఎంతో విలువైనవి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండలం లోని పసర లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు పసర ఎస్ఐ తాజుద్దీన్ ప్రత్యేకంగా ప్రజలకు సందేశం ఇచ్చారు మన ప్రాణాలు మన కుటాంబానికి ఎంతో విలువైనవి అనే నినాదంతో ద్విచక్రం వాహనదారులకు హెల్మెట్ ధరించే అవసరాన్ని వివరించారు హెల్మెట్ ధరించడం అనేది కేవలం చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా మన ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలు కావడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల సమయంలో తలకు తీవ్ర గాయాలు తగలకుండా రక్షణ లభిస్తుందని చెప్పారు. అందుకే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు మన ప్రాణాలు మన కుటాంబానికి ఎంతో విలువైనవని కుటంబ సభ్యుల భద్రత కోసం ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం బాధ్యతగా తీసుకోవాలని ఎస్ఐ తాజుద్దీన్ ప్రజలను కోరారు.

## గూడూరు నియోజకవర్గం ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు నియోజకవర్గ సాధన జాయింట్ యాక్షన్ కమిటి (జేఏసి) సభ్యులు ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ కు శనివారం కలిసి విపతి పత్రం సమర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ గూడూరు ప్రాంతానికి ఉన్న చార్రితక భౌగోళిక సామాజిక ప్రాధాన్యతను వివరించారు.జేఏసి నాయకులు తెలిపారు.గూడూరు ప్రాంతం రాజ్యాంగబద్ధంగా షెడ్యూల్డ్ ఏరియాగా గుర్తింపు పోందినదని అప్పటి నుండి గిరిజనులకు సంబంధించిన చట్టాలు అమలులో ఉన్నాయని చేప్పారు. ప్రస్తుతం గూడూరు మండల పరిధిలో 41 గ్రామపంచాయతీలు ఉండగా సుమారు 70000 మంది ప్రజలు నివసిస్తున్నారని వివరించారు.మహబూబాబాద్ నియోజకవర్గానికి గూడూరు మండలం సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రజలు పరిపాలనా సేవలు పోందడంలో ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని పేర్కోన్నారు.ఈకార్యక్రమంలో మేరెడ్డి సురేందర్ బీరవేల్లి భరత్‌కుమార్‌రెడ్డి కత్తి స్వామి నూనవత్ రమేష్ నాయక్ నక్క సైదులు ఏకాంబరం గుడె గుండెబోయిన మల్లేష్ యాదవ్ గుగులోత్ తులసిరామ్ నాయక్ అడ్డూరి చారి తదితరులు పాల్గోన్నారు.

# మంత్రి సీతక్కపై తప్పుడు ఆరోపణలు సిగ్గు చేటు

**ప్రజాపక్షం/ములుగు:** ములుగు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న సీతక్క మీద బురద చల్లడం సిగ్గుచేటని ములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు రాజకీయ ఎదుగుదల కోసం తప్పుడు ఆరోపణలు చేయడం బుద్ధి తక్కువ చర్య అన్నారు. మేడారం జాతరను ఎంతో అభివృద్ధి పరుస్తుంటే ప్రజల్లో తప్పుగా ప్రచారం చేస్తున్నారన్నారు. సీతక్క మేడారం గుడి ఆవరణ మొత్తమే 100 కోట్లతో నిర్మిస్తే రెండు వందల ఓట్లు ఎలా దోచుకుంటారో చెప్పాలని ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం మేడారం జాతర పూజారి రమేష్ కుమారుడి దగ్గరుకు వెళ్ళి కావాలని సీతక్కపై తప్పుడు ఆరోపణలు తప్పుడు ప్రచారాలు చేయడం సరైంది కాదన్నారు. మేడారం సమ్మక్క సాలరమ్మ దేవతల గద్దెల వద్ద ప్రమాదానికి గురైన పూజారి రమేష్ కుమారుడిని సీతక్క పరామర్శించి తన స్వంత ఖర్చులతో వైద్యం చేయిస్తానని చెప్పారని తెలిపారన్నారు. అభివృద్ధి జరుగుతుంటే ఓర్చుకోలేని బిఆర్ఎస్ నాయకులు కావాలనే ప్రజలను భయాందోళనలకు గురిచేసి ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించడం మానుకొని బుద్ధిగా ఉంటే మీ భవిష్యత్తు బాగుంటుందని మరోసారి హెచ్చరిస్తూ సీతక్క జోలికి, మా ప్రజల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# ప్రమాదాన్ని కూడా పాలకులకు అంటగట్టే నీచమైన బుద్ధిని వీడాలి

**ప్రజాపక్షం/తాడ్వాయి:** ప్రమాదం జరిగితే ప్రమాదాన్ని కూడా పాలకులకు అంటగట్టే నీచమైన బుద్ధిని వీడాలని జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి క్రరి నాగేంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదం జరిగితే ప్రభుత్వం చేసింది అనే విధంగా బిఆర్ఎస్ నాయకుల ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ నిత్యం ఏదొక విధంగా ప్రభుత్వంపైన మంత్రి సీతక్క బురద జల్లాలనే పద్దతి మార్చుకోవాలని, గతంలో కూడా బిఆర్ఎస్ పార్టీ ఉనికి లేదని శవ రాజకీయాలు చేశారు. ఈనాడు కూడా యాదృచ్ఛికంగా ఇన్సిడెంట్ జరిగితే స్వార్థ రాజకీయం కోసం దొరలు వారి స్వలాభం కోసం చిల్లర రాజకీయం చేయడం సిగ్గు చేటు అని అన్నారు. ప్రమాదానికి గురై, అంగవైకల్యంతో తల్లడిల్లుతున్న చిన్నారిని చూసి కంటతడి పెట్టాల్సింది పోయి పార్టీ ఉనికి కోసం రాజకీయ స్వలాభం కోసం మీ సోషల్ మీడియాలో మెస్సేజ్‌లు పెట్టి కృత్రిమ ఆనందం పొందడం ఎంత నీచాతినీచం ఇదేనేమో బిఆర్ఎస్ అంటేనే బరి తెగింపు రాజకీయ సమితి పార్టీ అని అన్నారు. ఇకనైనా వాస్తవాలను ప్రజలకు తెలిసేలా సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలి తప్పా కానీ పైశాచిక ఆనందం కోసం కాదని క్రరీ నాగేంద్రబాబు అన్నారు.

# ఆపిల్ ఫార్మసి మెడికల్ డ్రగ్గిస్టు సెంటర్ ప్రారంభం

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ సమీపంలో ప్రొ,భూక్య రాజుకు చెందిన ఆపిల్ ఫార్మసి మెడికల్ డ్రగ్గిస్ట్ సెంటర్‌ను శనివారం శాలపల్లి సర్పంచ్ కూరపాటి అశోక్,లోక్య తండ సర్పంచ్ మురావత్ సాంబయ్య తదితరులు టెంకాయ కొట్టి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు,ఈసంధర్భంగా రాజు మాట్లాడుతూ మండలంలోని నిరరు పేదలకు నాణ్యమైన మెడిసిన్‌తో పాటు వైద్య సదుపాయం కూడా అందుబాటులో ఉంటుందని మండల ప్రజలు ఈసదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో మాజీసర్పంచ్ కాయిత మాధవరెడ్డి,మురావత్ లక్ష్మణ్‌నాయక్,మురావత్ రాజు,లింగయ్య రాజు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల రియంబర్స్మెంట్ పథకం రద్దుకు కుట్ర



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ విద్యార్థుల ఉన్నత చదువుకు భరోసా కల్పించడానికి 2008లో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తో పోరాడి, ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని సాధించుకున్నమని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గత టిఆర్ఎస్ ప్రభుత్వం నుండి నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు సంపాదించుకున్న ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని నీరుగారుస్తున్నాయని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల విషయంలో గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంటే తెలంగాణ రాష్ట్రంలోనే తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఎమ్మెల్యే సీటు నుండి మొదలుకొని సీఎం సీటు వరకు ఒకే సామాజిక వర్గానికి చెందినవారు ఏలుతున్నారని, బీసీలకు కనీసం చదువుకోడానికి కూడా అవకాశం కల్పించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో 22 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారనీ, వేలాదిమంది విద్యార్థుల ఫీజులు చెల్లించలేక ఉన్నత విద్యకు దూరం అవుతున్నారన్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూనే, ఇంకొక వైపు ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తుందన్నారు. ఈ తీర్పు పేద విద్యార్థుల ఉన్నత చదువులకు గుదిబండలా మారుతుందని ఆయన అన్నారు.నిన్న రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు బీసీలను తీవ్ర గందరగోళంలోకి నెట్టివేసిందని, రాష్ట్ర ప్రభుత్వానికి బీసీల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే హైకోర్టు తీర్పుపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క స్పందించి ఫీజుల రియంబర్స్మెంట్ విషయంలో ప్రభుత్వ వైఖరినీ స్పష్టంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పు దరిమిల ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని రక్షించుకోవడం కోసం బీసీ సమాజం పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధం కావాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు.

# ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ తో మరింత చేరువలోకి న్యాయం




**ప్రజాపక్షం/వెంకటాపూర్:** ములుగు జిల్లా ఎస్ పి సుదీర్ కేకన్ యొక్క ఆదేశాల మేరకు ప్రజలకు మరింత చేరువగా, వేగవంతంగా పారదర్శకంగా పోలీస్ సేవలను అందించాలనే లక్ష్యంతో సీరియస్ నేరాలలో 'ఆన్ సైట్ ఎఫ్ ఐ ఆర్ విధానాన్ని అమలు చేస్తున్నామని వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు తెలిపారు.మండల ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు "ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్ విధానాన్ని అమలు చేస్తోందని బాధితులు హత్య,అత్యాచారం,దోపిడీ / చోరీ, కిడ్నాప్,మహిళలు, చిన్నారులపై నేరాలు,రోడ్డు ప్రమాదాలు, ఎస్సీ ఎస్టీ, బాల్యవివాహాలు, ర్యాగింగ్ వంటి సీరియస్ నేరాల్లో బాధితులు పోలీస్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఎక్కడ ఉంటే అక్కడ బాధితుల నివాసం, హాస్పిటల్, రక్షణ ప్రదేశం, సంఘటన చోటుచేసుకున్న ప్రదేశంలోనే పోలీసు అధికారులు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేస్తారని చెప్పారు. సంఘటన స్థలంలోనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం ద్వారా ఆధారాలు సేకరణ వేగంగా నిందితులను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుందిని ఈ సేవ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు, మహిళలకు, వృద్ధులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీని ద్వారా సమయం ఆదా అవడంతో పాటు, బాధితులకు తక్షణ సహాయం అందుతుందని, ప్రజలు ఎలాంటి సంఘటన జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని 'ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్ ద్వారా మీ వద్దకే వచ్చి సేవలు అందిస్తామని ఇది ప్రజల నమ్మకాన్ని పెంచే దిశగా తీసుకున్న కీలక నిర్ణయం. ప్రతి ఒక్కరూ ఈ సేవను వినియోగించుకొని న్యాయం పొందాలని,ములుగు జిల్లా పోలీసు ప్రజల భద్రత, సౌకర్యమే లక్ష్యంగా మరిన్ని వినూత్న సేవలను అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు తెలిపారు.

# హేమ హ్యుందయ్‌లో కొత్త కార్లు విడుదల




**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్:** వరంగల్ నగరం ములుగు రోడ్ లోని హేమ హ్యుందయ్ కారు షోరూమ్ నందు ఎస్ బీఐ ఆర్ఎం అబ్దుల్ రహీమ్ షేక్,హెచ్ డి ఎఫ్ సీ ములుగు రోడ్ బ్రాంచ్ మేనేజర్ జి. రమేష్, కార్ షోరూం మేనేజింగ్ డైరెక్టర్ యుగంధర్ కొత్త కార్లు ఎక్స్‌టర్,వెర్నా కార్లను మార్కెట్లోకి విడుదల చేశారు.ఈ సందర్భంగా షో రూమ్ మేనేజింగ్ డైరెక్టర్ యుగందర్ మాట్లాడుతూ న్యూ ఎక్స్ టర్ కొత్త బోల్డ్ డిజైన్, స్పోర్టీ లుకింగ్, సిక్స్ ఎయిర్ బ్యాగ్స్, ఏబిఎస్, ఈఏడి డాష్ కెమెరా లాంటి అత్యాధునిక ఫ్యేచర్లను కలిగి ఉందన్నారు. అలాగే వెర్నా ప్రీమియం డిజైన్ పవర్ ఫుల్ ఫర్మామెన్స్, లెవల్2 ఆడాస్, బూట్ స్పేస్ 528 లీటర్లు, 8 వే డ్రైవర్ సీట్, ఎలక్ట్రికల్ అడ్జెస్మెంట్ లాంటి అదునాతన ఫీచర్లను కలిగి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు శ్రీదర్, పృద్వీ, మేనేజర్ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ, లింగ ఎంపికపై కఠిన చర్యలు



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ, లింగ ఎంపిక వంటివి చట్ట విరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. దీని కోసం కమిషనరేట్ పరిధిలో కట్టుదిట్టంగా చట్టాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గర్భంలోని శిశువు లింగాన్ని తెలుసుకోవడం, తెలియజేయడం, లేదా ఆ ఆధారంగా గర్భస్రావం చేయించడం వంటి చర్యలు సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఆడ శిశువుల సంఖ్య తగ్గడానికి దారితీస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లు తప్పనిసరిగా చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్‌తోనే పనిచేయాలని, నిబంధనలను పూర్తిగా పాటించాలన్నారు. ఎక్కడైన లింగ నిర్ధారణ జరిగినట్టు గమనిస్తే పోలీస్ స్టేషనుకు లేదా డయల్ 100, ఎస్. బి 8712685257 కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఆడపిల్లల సంరక్షణ, లింగ సమానత్వం కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి



**ప్రజాపక్షం/పరకాల :** రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,రైతులకు ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు పరకాల పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే కనీస మద్దతు ధర క్వింటాల్ కి 2400 రూ లభిస్తుందని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.

# బాలుడి ప్రమాదాన్ని రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** బాధిత కుటుంబాన్ని పరామర్శించేదిపోయి వారి రాజకీయ ఎదుగుదలకోసం బాలుడి ప్రమాదాన్ని అడ్డు పెట్టుకొని రాజకీయం చేయడం సిగ్గు చేటు అని మేడారం అభివృద్ధికి వంద కోట్లు ఖర్చు అయితే 200 కోట్లు దోచుకున్నారు అనడానికి సిగ్గుండాలి మీ దగ్గర ఆధారాలు ఉంటే చర్చకు రండి మేము సిద్ధం వనదేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ సన్నిధిలో తేల్చుకుందాం ములుగు జిల్లా ను అభివృద్ధి పరుస్తున్న మంత్రి సీతక్క మీద బురద చల్లే ప్రయత్నం చేయడం దిక్కుమాలిన చర్య మీ రాజకీయ లబ్ధికోసం మేడారం పూజారి సిద్ధబోయన రమేష్ కుమారుడి దగ్గరికి వెళ్లి కావాలని మంత్రి సీతక్క మీద తప్పుడు ప్రచారాలు చేయడం మంచిది కాదు మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ప్రమాదానికి గురైన పూజారి సిద్ధబోయిన రమేష్ కుమారుడిని పరామర్శించి మంత్రి గారి సోంత ఖర్చులతో వైద్యం అందిస్తామని చెప్పారు కావాలని బీఆర్ఎస్ నాయకులు మేడారం అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమైన నుండి నేటి వరకు సత్య ప్రచారాలు తప్పుడు ఆరోపణలు చేస్తూ వనదేవతల జాతరను రాజకీయంగా వాడుకుంటున్నారు సీతక్క గారి మీద మా ప్రజా ప్రభుత్వం మీద తప్పుడు ప్రచారాలు ఆరోపణలు చేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తూ న్నారని అన్నారు ప్రజా ప్రభుత్వం గురించి సీతక్క గురించి ప్రజల వద్ద తప్పుడు ప్రచారం చేస్తే నమ్మే పరిస్థితిలో ఎవరు లేరు అని చింత క్రాంతి అన్నారు.

# తూకాలు, కొలతలపై ఆకస్మిక తనిఖీలు

## నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ జిల్లాలో జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారి కె మనోహర్ వివిధ ప్రాంతాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీలలో గ్యాస్ సిలిండర్ల తూకాన్ని తిరిగి తూకం వేసి పరిశీలించారు. తనిఖీలలో భాగంగా గ్యాస్ సిలిండర్ల తూకం సరిగానే ఉన్నట్లు గుర్తించారు. అలాగే తూకం యంత్రాలను సరిచూసి, ముద్ర వేయించుకోకుండా వినియోగంలో ఉంచిన రెండు సందర్భాల్లో కేసులు నమోదు చేశారు. ఇదే సందర్భంగా కిరాణా దుకాణాల్లో విక్రయిస్తున్న నూనె ప్యాకెట్ల తూకాలను కూడా పరిశీలించగా అవి సరిగా ఉన్నట్లు గుర్తించారు. అయితే తుకాలు, కొలతలకు సంబంధించిన నిబంధనలు పాటించని వ్యాపారులపై మొత్తం ఐదు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వినియోగదారులు కొనుగోలు చేసే వస్తువుల తూకంలో ఏవైనా తేడాలు గమనించినట్లయితే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారి మనోహర్ సూచించారు.

## వరంగల్‌లో ఉత్సాహంగా రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** మన దేశం ఒక్కటే మనుషులందరు ఒక్కటే మానవత్వం వర్థిల్లాలి, మనుషులందరు కలిసుండాలి దైవజనులు రమేష్ పాల్ డైవన్ గ్రేస్ అసెబ్లీ చర్చి వ్యవస్థాపకులు వరంగల్ శనివారం ఖిలా వరంగల్ మండల్ ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలో రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా దైవజనులు రమేష్ పాల్ ఆర్‌టిఎ జంక్షన్‌లో రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ జెండా ఊపి ప్రారంభిచారు. ఈ శాంతి ర్యాలీని ఉద్దేశించి దైవజనులు రమేష్ పాల్ మాట్లాడుతూ భారతదేశం అంతటా ఒక్క శాంతి ర్యాలీని ప్రారంభించిన విధంగా వరంగల్ ట్రై సిటీ పాస్టర్స్ ఫెలోషిప్ ఆదేశంగా ఖిలా వరంగల్ మండ ల్ పాస్టర్స్ ఫెలోషిప్ సముఖంగా ఆర్‌టిఎ జంక్షన్ నుండి హన్మకొండ వరకు ఈ శాం తి ర్యాలీని తీస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ముఖ్యులు పాస్టర్ శామ్యూ ల్, జేమ్స్, విశ్వాసులు, పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఎర్రబెల్లి ఆశీర్వాదం



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని గణేష్ కుంట తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మునావత్ స్వా మి కుమార్తె మధులత మణితేజ వివాహ వే డుకలో శనివారం మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్, మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రానికి చెందిన ఎనగందుల రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు లేతాకుల రంగారెడ్డి పరామర్శించి ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కెజిల బియ్యం, ఆయిల్ క్యాన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము, మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, వార్డు మెంబ్ల రాంబాబు, యాకయ్య, కళ్యాణి విష్ణు, యాదగిరి, ఐత కుమార్, గురునాథం, రవి, యాదగిరి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్షల దరఖాస్తులకు గడువులు సమీపం

**ప్రజాపక్షం/నెక్కొండః** తెలంగాణలో వివిధ ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు గడువులు సమీపిస్తున్నాయి. ఉన్న విద్యలో అడుగు పెట్టాలనుకునే విద్యార్థులు చివరి తేదీలను గమనించి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇంజనీరింగ్, వ్యవసాయ, మెడికల్ కోర్సులకు నిర్వహించి టిజి ఎంసెట్‌కు ఏప్రిల్ 4వ తేదీ చివరి తేదీగా నిర్ణయించారు. విద్యా విభాగానికి సంబంధించిన టిజి ఎడ్‌సెట్ ఏప్రిల్ 15 వరకు, న్యాయ విద్య కోసం నిర్వహించి టిజి లాసెట్ ఏప్రిల్ 10 వరకు గడువు ఉందని, అలాగే పిజి ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష టిజి పిజి సెట్‌కు మే నెలలో గడువు ఉండగా, ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సుల కోసం టిజి పిఈసెట్‌కు మే 5 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఇంజనీరింగ్ డిప్లొమా అభ్యర్థుల కోసం టిజి ఈసెట్ గడువు ఇప్పటికే ఏప్రిల్ 1తో ముగిసినట్లు అధికారులు తెలిపారు. జూనియర్ కాలేజీల్లో ప్రవేశాల కోసం టిజిఆర్‌జెసి ఏప్రిల్ 15 వరకు, పాలిటెక్నిక్ కోర్సులకు ఏప్రిల్ 20 వరకు అవకాశం కల్పించారు. అలాగే రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ప్రవేశాలకు మే 10 చివరి తేదీగా నిర్ణయించారు. విద్యార్థులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని, సాంకేతిక సమస్యలను నివారించేందుకు అవసరమైన పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని విద్యాశాఖ సూచించింది. ఆలస్యం చేస్తే అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

## పౌష్టికాహారం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలి



**ప్రజాపక్షం/నర్సంపేట :** తల్లులు, గర్భిణీలు, కిషోర బాలలు పౌషికాహారం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలని అంగన్‌వాడి టీచర్ నల్ల భారతి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ నర్సంపేట ప్రాజెక్ట్ పరిధిలోని నర్సంపేట4 అంగన్వాడీ కేంద్రంలో స్థానిక అంగన్వాడి టిచర్ నల్లభారతి తల్లులకు, కిశోర బాలికలకు రుతుక్రమ సమస్యలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ మనం తీసుకునే ఆహారపు అలవాట్లను ఆధారంగానే పది సంవత్సరాల నుండే అమ్మాయిలు మెచ్యూర్ అవుతున్నారని, అవగాహన రాహిత్యంతో అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, మహిళలకు కూడా గర్భాశయ క్యాన్సర్ ఎక్కువ మందిలో వస్తుందని వీటి నివారణ కోసం వ్యక్తిగత పరిశుభ్రత, నాణ్యమైన సానిటరీ పాడ్స్ తో పాటు, పౌష్టికాహారం తీసుకోవాలని ప్రతి కుటుంబంలో స్త్రీ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం బాగుంటుందన్నారు. ప్రతి ఒక్కరూ మంచి ఆహార అలవాట్లను అలవాటు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఎండి గౌసియా, ఆయా సునీత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, ఆశా కార్యకర్త రాజమణి,తల్లులు చంకేషి అనిత, చామంతుల మానస, అనూష, కవిత, మనీష, శృతి, జ్యోతి, గద్దె దివ్య, మౌనిక, శ్రావణి, నాగజ్యోతి, షాఫియా, బాదావత్ దివ్య, సహస్ర తల్లులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన డ్రైన్‌లలో పూడిత తొలగింపు చేపట్టాలి



నగర మేయర్ గుండు సుధారాణి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** నగర వ్యాప్తంగా ఉన్న 66 డివిజన్‌లలో గల డ్రైన్‌లలో పూడికతీత తొలగింపు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29వ డివిజన్‌లోని రఘునాథ కాలనీ ప్రాంతంలో కొనసాగుతున్న పూడికతీత తొలగింపు ప్రక్రియను మేయర్ ప్రత్యేక్షంగా పరిశీలన చేసి సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా శానిటేషన్ సంబంధిత డ్రైన్‌లలో డిసిల్టేషన్ ప్రక్రియలను చేపట్టడం జరుగుతుందని ప్రజలు డ్రైన్‌లలో ప్లాస్టిక్ బాటిల్‌లు చెత్త చెదారంను వేయకుండా సహకరించి దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులకు మేయర్ సూచించారు. సిఎంహెచ్‌ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, సానిటరీ సూపర్‌వైజర్ గోల్కొండ శ్రీను, సందీప్, జవాన్‌లు, పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు ఉచిత విద్య : శ్రేష్ట పథకం

**ప్రజాపక్షం/నెక్కొండః** షెడ్యూల్డ్ కులాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో కేంద్రం ప్రభుత్వం శ్రేష్ఠ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా దేశంలోని ప్రముఖ సిబిఎస్ఈ అనుబంధ ప్రయివేట్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు పూర్తిగా ఉచితంగా విద్యను అందించనున్నారు. ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు స్కూల్ ఫీజులు, హాస్టల్, మెస్ ఖర్చులు మొత్తం ప్రభుత్వమే భరిస్తుంది. అదనంగా తరగతి వారీగా వార్షికంగా రూ.1లక్ష నుండి రూ.1.35 వరకు స్కాలర్‌షిప్ కూడా అందజేయనున్నారు. దీనితో గ్రామీణ, పేద కుటుంబాల విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు లభించనున్నాయి. అర్హతల పరంగా విద్యార్థి తప్పనిసరిగా ఎస్‌సి వర్గానికి చెందిన వారై ఉండాలి. కుటుంబా వార్షిక ఆదాయం రూ.2.5 లక్షలలోపు ఉండాలి. ప్రస్తుతం 8వ లేదా 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు వరుసగా 9వ, 11వ తరగతుల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవచ్చు విద్యార్థుల ఎంపికను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే నేషనల్ ఎంట్రెన్స్ టెస్ట్ ఫర్ శ్రేష్ఠ ద్వారా చేపడతారు. దరఖాస్తులు, పరీక్ష తేదీల వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలించాలని అధికారులు సూచించారు. ఈ పథకం ద్వారా ఎస్‌సి విద్యార్థులకు ఉన్నత విద్యకు మార్గం సుగుమం అవుతుందని, ఎక్కువ మంది విద్యార్థులు అ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు కోరుతున్నారు.

## బిజెపి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**మనతెలంగాణ/రేగొండ :** మండలంలోని అన్ని బూత్‌లలో బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఏప్రిల్ 6న ఘనంగా జరుపుకోవాలని బిజెపి మండలాధ్యక్షుడు బండి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రతి బిజెపి కార్యకర్త ఇంటిపైన బిజెపి జెండాను విధిగా కట్టాలని ఈ కార్యక్రమాన్ని ఒక పండగ వాతావరణంలో జరుపుకోవాలని, రేగొండ మండల కేంద్రంలో ఉదయం 9గంటలకు భారత్ పెట్రోల్ బంక్ దగ్గర జరిగే పార్టీ ఆవిర్భావ వేడుకల్లో బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, బూత్ అధ్యక్షులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని మండలాధ్యక్షుడు శ్రీనివాస్ కోరారు.

## మూడవ రోజుకు చేరిన గోవిందరాజస్వామి రథయాత్ర

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ నగరంలోని శ్రీ గోవిందరాజస్వామి రథయాత్ర మూడవ రోజు జెపిఎన్ రోడ్డు, సత్య హాస్పటల్, గిర్మాజీపేట బొడ్రాయి, కొలవారి వీధి, మారం అపార్ట్‌మెంట్స్ మీదుగా హనుమండ్ల గుడి(కూరగాయల మార్కెట్ బొడ్రాయి) వద్దకు చేరుకుంది. ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వరరావు, ముదిరాజ్ రథసారథి చింతాకుల సునీల్ కుమార్ స్వీయ పర్యవేక్షణలో 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యువకులంతా మేము సైతం గోవిందుని సేవలో అనే సంకల్పంతో స్వామివారి రథయాత్రలో సేవలందించారు. పురజనుల వద్దకే ఆ భగవంతుడు వచ్చి అందరికీ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు కలగాలని దీవించాలని భావిస్తున్నారు. పూర్వం నగరంలో తెలియని అంటూ వ్యాధిత ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఆ శ్రీమన్నారయణ దైన గోవిందరాజస్వామి వారిని అభిషేకించి ప్రజలు విముక్తులైనారని అర్చక స్వాములు చెప్పారు. అట్టి కార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు తోట పూర్ణచందర్, తోట వైద్యనాథ్, ముదిరాజ్ రథసారథులు, పరిష శ్రీనివాస్, ఆదినారాయణ, వేణు, రమేష్, రాజు, రవీందర్, మహేష్, రాజు, చిట్టు, రాజకృష్ణ, భీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గుండ్రపల్లిలో చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. ఎస్‌ఆర్ టెంట్ హౌస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డిలు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండుతున్న ఎండల్లో ప్రజలకు తాగునీరు అందించడం ఎంతో సేవా మూర్తి కార్యక్రమమని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, గుండ్రపల్లి సర్పంచ్ బొల్ల యాదలక్ష్మి శివకుమార్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సింగం ప్రశాంత్, మహిళా కాంగ్రెస్ మండలాధ్యక్షురాలు తాటిపత్రి నాగేంద్రమ్మ, గరికపాటి కృష్ణరావు, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు షైక్ షబ్బీర్, మహ్మద్ అన్వర్, ఎస్‌డి షఫీక్, మహ్మద్ అఫ్జల్, మహ్మద్ ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి టే–గంథాలయానికి, కుర్చీలు, వాటర్ డిస్పెన్సర్ పంపిణీ



**ప్రజాపక్షం/నర్సంపేట :** విద్యార్థుల అవసరాల కోరిక మేరకు నర్సంపేట గ్రంథాలయానికి టేగంథాలయానికి, కుర్చీలు, వాటర్ డిస్పెన్సర్‌లను జనతా ట్రస్ట్ మిత్ర బృందం ఆధ్వర్యంలో అందించారు. ఈసందర్భంగా జనతా ట్రస్ట్ చైర్మన్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, నర్సంపేట నియోజకవర్గం, నర్సంపేట పట్టణంలో గల ప్రభుత్వ గ్రంథాలయంలో నిరుపేద కుటుంబాలకి చెందిన విద్యార్థులు ఉద్యోగ పరీక్షలకు చదువుకోవడానికి కనీస వసతులు లేకపోవడంతో వారు జనతా ట్రస్ట్ సభ్యులకు తెలియజేయగా, ట్రస్ట్ సభ్యులు గ్రంథాలయాన్ని సందర్శించి, వారి కోరిక మేరకు వారికి అవసరమైన సదుపాయాలను సదుపాయాలను, కుర్చీలు, వాటర్ డిస్పెన్సర్‌లను అందించామన్నారు. ఈకార్యక్ర మంలో ట్రస్ట్ సభ్యులు రవీందర్, మహేందర్, శివరాం, సందీప్, నాగేంద్ర బాబు, రవీంద్ర చారి, రాజేందర్ పాల్గొన్నారు.

## సురేష్, సౌజన్యల వివాహ వేడుకలు

**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ పట్టణంలో వివాహ వేడుకలు ఆనందోత్సహాల నడుమ ఘనంగా నిర్వహించబడ్డాయి. పట్టణానికి చెందిన నిర్మల రాములు దంపతుల ప్రథమ పుత్రుడు సురేష్‌కు సౌజన్యతో వివాహం జరగగా, బంధుమిత్రులు, ఆహ్వానితులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మాజీ పిఏసిఎస్ చైర్మన్ మారం రాము ముఖ్య అతిథిగా హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఆంధ్రజ్యోతి రిపోర్టర్ గిరగాని శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్, డోలి రవి, కాడబోయిన రాజకుమార్, తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## ఘనంగా పోచమ్మ దేవతకు బోనాలు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** బేతాళ స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శని వారం పోచమ్మ దేవతకు ఘనంగా బోనాలు తీశారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలను పూలదండలు వేపకొమ్మలతో అందంగా తీర్చిదిద్ది గ్రామ పుర వీధుల గుండా ఆటపాటలతో డప్పు చప్పుల నడుమ పోచమ్మ దేవతకు గోవిందా అని స్మరిం చుకుంటూ ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకు న్నారు.ఈ ఉత్సవాలు తిలకించడానికి వంద లాది మంది భక్తులు తరలివచ్చారు.

## మహనీయుని జయంతి విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** పెద్ద శంకరంపేట్ :మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆది వారం జరిగే భారత దేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ గారి 119 వ జయంతి ఉత్సవాల కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ,కార్యకర్తలు, విద్యార్థి ఉపాధ్యాయ మేధావులు అందరు తర లివచ్చి జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవాల కమిటీ చైర్మన్ సంజీవ్, వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి నాందేడ్ దుర్గయ్య లు ఒక ప్రకట నలో పిలుపునిచ్చారు. ఉదయం 9:30 నిమిషా లకు వెల్కం బోర్డ్ దగ్గర డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలతో కార్యక్ర మాన్ని ప్రారంభించి అనంతరం కలెక్టర్ కార్యా లయంలో సమావేశం ఉంటుంది కాబట్టి జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుచున్నారు.

## వీధి కుక్కల దాడిలో దూడ మృతి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** రోజు రోజు గ్రామాల్లో వీధి కుక్కలు విచ్చలవిడిగా చెలరేగిపో తున్నాయి. నిజాంపేట్ మండలం నందగోకుల్ గ్రామంలో గ్రామానికి చెందిన పాడి పశువులు, దూడలపై కుక్కలు దాడులు చేస్తున్నాయని రైతులు వాపోతున్నారు. గ్రామంలో శనివారం కుక్కల దాడిలో దూడ మృతి చెందింది. గుంపులు గుంపులుగా కుక్కలు సంచారం చేయడం వల్ల ద్విచక్ర వాహన దారులు రాత్రి వేళలో బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబం ధిత అధికారులు స్పందించి వీధి కుక్కల భారీ నుంచి కాపాడాలని, వాటిని బంధించి తరలిం చాలని కోరుతున్నారు.

## ఎమ్మెల్యే జన్మధిన వేడుకలు విజయవంతం చేయండి

బిఆర్ఎస్ మండలాధ్యక్షులు
రమణాగౌడ్

**ప్రజాపక్షం/శివ్వంపేట :** నర్సాపూర్ నియోజ కవర్గ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి జన్మదిన వే డుకలు నేడు శివ్వంపేట మండలంలో నిర్వ హించడం జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణాగౌడ్ తెలిపారు. ఉదయం 9గంటల ప్రాంతంలో చిన్నగొట్టిముక్ల గ్రామపంచాయతీలోని శ్రీసహకార ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడం జరుగుతుందని నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## సంస్కృతి, సంప్రదాయాలకు, అస్థిత్వానికి మాతృభాష పునాది



మున్సిపల్ చైర్ పర్సన్
పెండెం శ్రీలక్ష్మీ రామానంద్

**ప్రజాపక్షం/నర్సంపేట :** మన సంస్కృతి ,సంప్రదాయా లకు, అస్థిత్వానికి మాతృభాష పునాదని మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ అన్నారు. ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నర్సం పేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశా లలో నిర్వహించిన భాషా దినోత్సవ వేడుకల్లో ఎంఇఒ సారయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించారు. భార తీయ భాషా దినోత్సవం వేడుకలో ముఖ్యఅతిథిగా ము న్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్, అద నపు కలెక్టర్ వై వి గణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ మన సంస్కృతి, సం ప్రదాయాలకు, అస్థిత్వానికి మాతృభాష పునాదని, దా నిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు, యువత మాతృభాషలో పట్టు సాధించడం ద్వారానే సృజనాత్మకత మెరుగుపడుతుందని, ఇంగ్లీష్ భాష ఉపాధి కోసం నేర్చుకోవచ్చు, కానీ తెలుగు భాష మన జీవితం, సంస్కృతి కోసం నేర్చుకోవాలని, తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దేశభా షలందు తెలుగు లెస్స అని తెలుపుతూ తెలుగు భాష పరి రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అనం తరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు చైర్ పర్సన్, అదనపు కలెక్టర్ల చేతుల మీదుగా బహుమ తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తది తరులు పాల్గొన్నారు.

## ఐక్య ఉద్యమాలకు నేతన్నలు సన్నద్ధం కావాలి

**ప్రజాపక్షం/వరంగల్ :** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే టెం డర్ విధానాన్ని రద్దుచేసి తెలంగాణ చేనేత సహకార సంఘం టెస్కో ద్వారానే ప్రభుత్వ రంగ సంస్థలకు కావ లసిన వస్త్రాలను ఖరీదు చేసేంత వరకు ఐక్యంగా ఉద్య మాలను నిర్వహించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాములవెంకట్రాములు పిలుపుని చ్చారు. వరంగల్ కొత్తవాడలో పద్మశాలి కమ్యూనిటీ హా ల్లో జరిగిన చేనేత సంఘాల ప్రతినిధుల సమావేశము ఎలుగం పెద్ద భద్రయ్య అధ్యక్షతన శనివారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షోభం లో ఉన్న చేనేత పరిశ్రమను కాపాడేందుకు బదులు చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసిందుకు కుట్రలు పన్నడం దుర్మా ర్గమన్నారు. టెండర్ విధానాన్ని రద్దుచేసి నేతన్నలకు పని కలిగించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని, లేనిచో చేనేతల ఉద్యమాలను చవి చూడవలసి వస్తుందని హెచ్చరించారు. ఉపాధి కోల్పోయి కార్మిక కుటుంబాలు ఆత్మహత్యల బారినపడే ప్రమాదం ఉందన్నారు. సమస్య తీవ్రతను గుర్తించి ముఖ్యమంత్రి వెంటనే టెండర్ల ప్రక్రి యను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేనేత కార్మిక వ్యతిరేక విధానాన్ని విడనాడాలని లేనిచో పోరాటాలు ఉధృతమైతే అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సమావేశంలో పలువురు చేనేత సహకార సంఘాల మరియు పద్మశాలి సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, మాజీ జెడ్పి చైర్మన్ సాంబారి సమ్మారావు, పద్మశాలి సంఘం నాయ కులు ఈగ మల్లేశం, కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, పిసిసి చేనేత సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు, వద్నాల నరేందర్, ఎలుగం వెంకట మల్లు, మాజీ కార్పొరేటర్ ఎలుగం చిన్న భద్రయ్య, డిఎస్ మూర్తి, పిట్ట రాములు, ఎలుగం సాంబయ్య, కొలిపాక మదనయ్య, కోట రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై
## కాంగ్రెస్ నాయకుల దాడిని ఖండించిన : సతీష్‌బాబు

**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** గజ్వేల్ బిఆర్ ఎస్ క్యాంపు కార్యాలయం కాంగ్రెస్ నాయకుల దాడిని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌బాబు తీవ్రంగా ఖండిం చారు. శనివారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తు సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రంలో గుండాలన రాజ్యం నడుస్తుందా లేక రేవంత్ రెడ్డి గుండాయిజం రాజ్యం ఏలుతుందా అర్థం కావడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష నేత రాష్ట్ర ప్రదాత కేసీ ఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర కార్యాలయంపై దాడులు చేయడం ఫర్నిచర్ ధ్వంసం చేయడం కాంగ్రెస్ నేతల నియంత పాలనకు నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మరాజ్యాం అని చెప్పుకునే రేవంతురెడ్డి రౌడిరాజ్యాం నడుపుతున్నారని విమర్శిం చారు. ఒక మహిళ జిల్లా అధ్యక్షురాలిగా ఉండి కాంగ్రెస్ నాయకులను రెచ్చగొట్టి కార్యాలయం పై దాడులు చేయించడం దురదృష్టకరమన్నారు. ఈలాంటి దాడులు జరగకుండ బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టి ముందు ముందు జరగకుండ కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే పార్టీ ఆధ్వర్యంలో ఆందొళన చేపడుతామని హెచ్చరించారు.

## ఆపదలో ఉన్న ప్రజలకు సిఎం సహాయనిధి గొప్ప వరం



**ప్రజాపక్షం/సిద్దిపేట :** రాష్ట్రంలో మరో పదేళ్లు కాంగ్రెస్ అధికారంలోకి రావటం ఖాయమని సిద్దిపేట నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. శని వారం సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యా లయంలో 11వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో హరికృష్ణ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్ సమక్షంలో చేరారు. అలాగే 45లక్షల సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న ప్రజలకు సిఎం సహాయనిధి గొప్ప ఆదారంగా పనిచేస్తుందన్నారు. ప్రజలు ఆనారోగ్య సమస్యలు, అత్యవసర పరిస్థితులలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్థికంగా అండగా నిలు స్తుందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సహాయం అందేలా నిరంతరం కృషిచేస్తామన్నారు. రేవంత్‌రెడ్డి పాలన తెలంగాణ రాష్ట్రంలో ప్రజాసంక్షేమ పాలన కొన సాగుతుందన్నారు. పేదల ఆరోగ్యం, విద్య, జీవనోపాధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తుందన్నారు. ప్రజల ఆరోగ్యం, ప్రజల శ్రేయస్సు కాంగ్రెస్ సర్కార్ ప్రధాన లక్ష్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సిద్దిపేట సర్వతోముఖాభి వృద్ధి జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్. నాయకులు బొమ్మల యాదగిరి, కలిమోద్దీన్, డిసిసి మహిళ అధ్యక్షులు లక్ష్మి. దాస అంజయ్య, బిక్షపతి. గుర్రం అంజిరెడ్డి. మార్క పద్మ. చెంది శ్రీనివాస్. మెరుగు రాజు.కెమ్మసారం రాజేశ్, అజ్మత్. వాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్‌సిఐ గోదాం భూమిని ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/రాయపర్తి :** మండల కేంద్రంలోని వరంగల్...ఖమ్మం జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 52లో 20 ఎక రాల భూమిని ప్రభుత్వం ఎఫ్‌సిఐ గోదాములకు కేటాయించడం జరిగిందని, అట్టి భూమిని ఆనుకొని ఉన్న వర్ధన్నపేట మండలానికి చెందిన కొందరు ప్రయివేట్ వ్యక్తులు ఆ భూమిలో నుండి లేని దారిని సృష్టించి భూమిని ఆక్రమించుకొని దున్నుకోవడం జరిగింది. గోదాముల కోసం కేటాయించిన భూమిని సరిహద్దు ప్రహరీ గోడను నిర్మించడానికి కాంట్రాక్టర్ భూమి చదును చేస్తుంటే వర్ధన్నపేటకు చెందిన కొందరు ప్రయివేట్ వ్యక్తులు వచ్చి ప్రహరీ గోడ నిర్మాణ పనులను ఆపివేసి ఆక్రమించుకోవాలని చూస్తున్నారని అట్టి వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకొని ఎఫ్‌సిఐ గోదాం భూమిని కాపాడి ప్రహరీ గోడ నిర్మించే విధంగా అధికారులు చొరవ తీసుకో వాలని గ్రామస్తులు కోరుతున్నారు. కార్యక్రమంలో సుధాకరణ్, అనిల్ కుమార్, శ్రావణ్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన విద్యార్థులు



**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలంలోని కొండూరు గ్రామంలోని పిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు సాంఘిక శాస్త్ర ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా హెచ్ఎం పద్మలత ఆధ్వ ర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను సంద ర్శించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ అధికారులను కలిసి పోలీస్‌స్టేషన్ పనిచేసే విధానం కేసుల వివరాలు, ఎఫ్ఐఆర్, చార్జిషీట్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ ముత్యం రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యా ర్థులు జాగ్రత్తగా ఉండాలని చెడు వ్యసనాలకు లోనుకావద్దని, చదు వుపై దృష్టి పెట్టాలని కోరారు. ఏదైనా ఇబ్బందులు ఎదురైతే 100 నెంబర్‌కు కాల్ చేయవచ్చని సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, డ్రగ్స్‌పై విద్యార్థిని, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయిని యాకన్న, సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు కేసోజు సత్యనారాయణ, ఫిజికల్ సైన్స్ టీచర్ కటకం రఘు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కృష్ణ టీం



**ప్రజాపక్షం/కొడిపల్లి :** కొడిపల్లి మండల కేంద్రంలో రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో పూరి గుడిసె పూర్తిగా దగ్ధమై నిరాశ్రయులైన రెడ్డి నర్సింలు కుటుంబానికి కృష్ణ టీం సభ్యులు అండగా నిలిచారు. బాధిత కుటుంబానికి తక్షణ ఉపశమనంగా బియ్యం, నిత్యావసర సరుకులు మరియు నగదు సహాయం అందజేశారు. ఈ సంద ర్భంగా కృష్ణ టీం సభ్యులు మాట్లాడుతూ, అగ్నిప్రమాదం వల్ల ఇల్లు, సామాన్లు కోల్పోయిన కుటుంబాన్ని ఆదుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రతి ఒక్కరూ సహా యం చేయాలని పిలుపునిచ్చారు. బాధిత కుటుంబానికి భరోసా కల్పిస్తూ, అవసరమైతే మరింత సహాయం అందించేందుకు ముందు ంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్వేత మల్లికా ర్జున్ గౌడ్, వార్డు సభ్యులు లక్ష్మీ, శరత్ కుమార్, దేవేందర్, రమేష్ నాయక్, ప్రశాంత్ యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కౌడ శ్రీనివాస్ గుప్తా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రాగుల భూమయ్య, పాష మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగరాజు, మాజీ వార్డ్ స భ్యులు తిరుమలేష్, అశోక్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి లక్ష్మ ణ్ హాజ రై బాధిత కుటుంబానికి తమ వంతు సహాయాన్ని అందించారు.

# ఇవిఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

ప్రజాపక్షం/మెదక్ : నెలవారీ తనిఖీల్లో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈవీఎం గోదాంను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరచిన ఈవీఎంల భద్రతా ఏర్పాట్లు, సిసి కెమెరాల పనితీరు, అగ్ని ప్రమాద నివారణ చర్యలు, డబుల్ లాక్ సిస్టమ్ వంటి అంశాలను కలెక్టర్ సవివరంగా పరిశీలించారు. గోదాం వద్ద నియమించిన భద్రతా సిబ్బంది విధుల నిర్వహణపై కూడా సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడటానికి ఈవీఎంల భద్రత అత్యంత కీలకమని కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు. గోదాంలో అమలు చేస్తున్న భద్రతా ప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. ఈ తనిఖీల్లో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు గోదాంలో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట ఎన్నికల అధికారులు, సంబంధిత విభాగాల అధికారులు, భద్రతా సిబ్బంది ఉన్నారు.

# కెసిఆర్ క్యాంపు, ఆఫీస్‌పై కాంగ్రెస్ గూండాల దాడి

ప్రజాపక్షం/గజ్వేల్ : సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు, ప్రోద్బలంతోనే గజ్వేల్ లోని కెసిఆర్ క్యాంపు ఆఫీసుపై కాంగ్రెస్ గుండాలు దాడి చేసినట్లు మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని విమర్శించారు. ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు ఆఫీసుల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా...? లేనట్లా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యమైనట్లు ఎద్దేవా చేశారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా వ్యవహరిస్తూ అడ్డుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు, ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ... మాయిస్తూ మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా? మీ ప్రజా పాలనా? అని నిలదీశారు. సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లతో పాలన గాలికి వదిలేసినట్లు ఆరోపించారు. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అంటూ ఎమర్జెన్సీ పాలన తలపింప చేస్తున్నట్లు ఆక్షేపించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు పునరావృతమైతే, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందనీ, తస్మాత్ జాగ్రత్తని ఆయన హెచ్చరించారు.

# హెల్త్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

ప్రజాపక్షం/మెదక్ : మెదక్ జిల్లాలో హెల్త్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 06 నుండి 11 వరకు వారం రోజుల పాటు హెల్త్ వీక్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని అధికారులకు పిలుపునిచ్చారు. హెల్త్ వీక్ కార్యక్రమంలో భాగంగా జిల్లా, గ్రామీణ స్థాయిలో ప్రజలందరి భాగస్వామ్యం చేయాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని సాధించవచ్చు అని, మహిళలు చిన్న పిల్లల అనారోగ్య సమస్యలపై యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. వివిధ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేసినవారిని తిరిగి చికిత్సను అందించాలన్నారు. ఎయిడ్స్, క్యాన్సర్, హైరిస్క్ ప్రెగ్నెన్సీ, సి సెక్షన్, ఎనీమియా, మత్తు పదార్థాల నిర్మూలన, లాంటి అనేక వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఆరు రోజుల హెల్త్ వీక్ కార్యక్రమాలకు నోడల్ ఆఫీసర్లను నియమించాలన్నారు. ఈట్ రైట్, ఎయిడ్స్ పై వ్యాసరచన పోటీలు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. ఈ ఆరు రోజుల కార్యక్రమంలో అధికారులు, మహిళలు, ప్రజలు, విద్యార్థులు, వ్యాపారస్తులు, అందరిని భాగస్వామ్యం చేసేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆరవ తారీకు సోమవారం రోజున ఈట్ రైట్ వాక్ పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ వాక్ మున్సిపల్ కార్యాలయం నుంచి రాందాస్ చౌరస్తా వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, డిసిహెచ్ శివదయాల్, జిల్లా విద్యాధికారి విజయ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, డీఎస్పీ ప్రసన్న కుమార్, డ్రగ్స్ నియంత్రణ అధికారి చంద్రకళ, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ నేతలపై గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



## నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రతాప్ రెడ్డి డిమాండ్

ప్రజాపక్షం/గజ్వేల్ : గజ్వేల్ లోని కెసిఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నేతలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి నేతృత్వంలో ఆ పార్టీ శ్రేణులు శనివారం గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు ర్యాలీగా తరలివెళ్లి సిఐ రవికుమార్ కు ఫిర్యాదు పత్రాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ కాంగ్రెస్ నేతలు కిటికీ అద్దాలు, ఫర్నిచర్ ధ్వంసం చేసి కార్యాలయ సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేసినట్లు విమర్శించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అయితే క్యాంపు కార్యాలయంపై దాడికి నిరసనగా సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ బంద్ కు పిలుపునిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం కార్యదర్శి జుబేర్ పాషా, మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగరావు, మాజీ వైస్ చైర్మన్ జాకీయోద్దీన్, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, మాజీ జెడ్పీటీసీ డాక్టర్ మల్లేశం, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# భద్రకాళి చెరువులో పూడిక తీత పనుల్లో వేగం పెంచాలి

## హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

ప్రజాపక్షం/హనుమకొండ : భద్రకాళి చెరువులో జరుగుతున్న పూడిక తీత పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు.శనివారం ఇరిగేషన్, కుడా శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ భద్రకాళి చెరువులో పూడిక తీత పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో సమీక్షించి, సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చెరువులో మొత్తం ఏడు లక్షల డెబ్బై వేల క్యూబిక్ మీటర్ల పూడిక తీత లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు సుమారు ఒక లక్ష క్యూబిక్ మీటర్ల పూడికను తొలగించినట్లు తెలిపారు. మిగిలిన పనులను మరింత వేగంగా పూర్తి చేసి మే 15వ తేదీలోగా పూడిక తీత పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం శాయంపేటలో జరుగుతున్న భూముల సర్వే పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ భూములు అక్రమ ఆక్రమణలకు గురికాకుండా కుడా ఆధీనంలో నున్న భూములకు వెంటనే ప్రహరీ గోడలు ఏర్పాటు చేయాలన్నారు.

# కెసిఆర్ క్యాంప్ ఆఫీస్‌పై దాడి చేయలేదు

## సిఎం చిత్రపటాన్నే బిగించడం జరిగింది

## మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

ప్రజాపక్షం/గజ్వేల్ : గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఘటనపై తప్పుడు ప్రచారం జరుగుతోందని, కేవలం సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని మాత్రమే తమ కార్యకర్తలు బిగించినట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఆస్తిగా ఉన్న క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటం లేకపోవడం గమనించి తమ పార్టీ కార్యకర్తలు అక్కడికి వెళ్లి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అయితే కార్యాలయం ప్రభుత్వ ఆస్తి కాగా, అది ప్రైవేటు అడ్డాగా మారి సొంత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎద్దేవా చేశారు. అక్కడ సీఎం చిత్రపటం ఉండటం సహజంగా భావించి మా కార్యకర్తలు వెళ్లి గౌరవంగా పెట్టి వచ్చారే తప్ప ఎలాంటి ధ్వంసం చేయలేదని స్పష్టం చేశారు. కావాలని కొందరు సంఘటనను వక్రీకరించి తప్పుదోవ పట్టిస్తూ రాజకీయ లబ్ధి కోసం పాకులాడుతున్నట్లు విమర్శించారు. ప్రజలు వాస్తవాలను అర్థం చేసుకుని తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, నిజానిజాలు బయటపడేలా చూడాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

# తాగునీటి సమస్య పరిష్కరించిన చండి సర్పంచ్

ప్రజాపక్షం/శివ్వంపేట : మండల పరిధిలోని చండి గ్రామంలో వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలు తాగునీటి సమస్య రాకుండా గ్రామంలోని మూడు వాటర్‌ట్యాంకులు నిండిన తరువాత ఓవర్ ఫ్లో అయ్యే నీరు కూడా తిరిగి తాగునీటికి ఉపయోగించుకునేవిధంగా నల్లాలు కనెక్షన్ ఇవ్వడం జరిగిందని చండి గ్రామ సర్పంచ్ గైనిబైటి ప్రవీణ్‌గౌడ్ తెలిపారు. వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఉపసర్పంచ్ సౌజన్య, నరేష్ పాల్గొన్నారు.

# ఆర్చరీ క్రీడాకారిణి వరల్డ్ ఛాంపియన్‌కు ఎమ్మెల్యే అభినందన



ప్రజాపక్షం/సుల్తానాబాద్: ఎలిగేడు మండలం, సుల్తానపూర్ గ్రామానికి చెందిన ఆర్చరీ క్రీడాకారిణి వరల్డ్ ఛాంపియన్ తానిపర్తి చికిత ఇటీవల బ్యాంకాక్ లో జరిగిన ఆసియా కప్ వరల్డ్ ర్యాంకింగ్ టోర్నమెంట్ స్టేజ్1లో ఫైనల్లో మిక్స్ టీమ్ విభాగంలో గోల్డ్ మెడల్, ఉమెన్స్ టీమ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన సందర్భంగా శనివారం రోజున శివపల్లి గ్రామంలోని తన నివాసంలో ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక నాయకులతో కలిసి చికితను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో సీటు సాధించడం గ్రామానికి గర్వకారణం



ప్రజాపక్షం/మల్లాపూర్ : గుండంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసించిన 12 మంది విద్యార్థులు గురుకులాల్లో సీటు సాధించడం గుండంపల్లి గ్రామానికి గర్వకారణమని, మల్లాపూర్ ఎస్సై అనిల్ ,గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నరసయ్య అన్నారు. ఒకే పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు గురుకులాల్లో సీటు పొందడం అభినందనీయం అని భవిష్యత్తులో బాగా చదివి గ్రామానికి మరింతగా పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జగ్గుల గంగాధర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు అంజయ్య, నాయకులు నరసయ్య గంగారెడ్డి విజయ్ కిరణ్ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులున్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం /మల్లాపూర్ : మండలంలోని ముత్యంపేట గ్రామంలో ఈనెల 10వ తేదీన మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీ కనక సోమేశ్వర లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేవెళ్లి తిరుపతి అన్నారు. ఈ సందర్భంగా శనివారం ముత్యంపేట గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం కోసం రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పంచాయతీ పాలకవర్గ సభ్యుదు తదితరులున్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల నిర్వహణ

## ఎస్‌సి సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 5వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలో జయంతి వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 5న ఉదయం 10.00 గంటలకు పెద్దపల్లి పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, మేధావులు పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నూతన పంచాయతీ భవనానికి శంకుస్థాపన



ప్రజాపక్షం / కొండాపూర్ : కొండాపూర్ మండల పరిధిలోని గంగారం గ్రామంలో నూతన పంచాయతీ భవనానికి టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి నిర్మలా జగ్గారెడ్డితో పాటు ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ అలవేణి నరసింహ రెడ్డి, సిడిసి చైర్మన్ గడీల రామిరెడ్డి ,గ్రామ సర్పంచ్ ,ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు పాల్గొని నూతన పంచాయతీ భవనానికి భూమి పూజ చేసి శంకుస్థాన చేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల కార్యక్రమం



ప్రజాపక్షం/సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై కంది, కొండాపూర్, సంగారెడ్డి పట్టణం ,సంగారెడ్డి మండలాలకు చెందిన లబ్ధిదారులకు మొత్తం రూ. 21,88,500 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికంగా చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అండగా నిలవాలనే ఉద్దేశంతోనే ఎమ్మెల్యే సహకారంతో ఈ సహాయం అందిస్తున్నామని , ప్రస్తుత పరిస్థితుల్లో పరిమితంగా ఉన్నప్పటికి గతంలో ఎక్కువ మొత్తంలో అందిచామని చెప్పారు. ప్రజలు నేరుగా ఎమ్మెల్యే కార్యాలయంలో దరఖాస్తు చేసుకుని ఈ సహాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మామిళ్ల రాజేందర్, ఆర్ వెంకటేశ్వర్లు, నర్సింలు ,కొండల్ రెడ్డి విఠల్ ,చక్రపాణి, మల్లాగౌడ్, శ్రీదర్ రెడ్డి తదితర నాయకులు ప్రజాప్రతినిధులు ,సర్పంచులు ,లబ్దిదారులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం / కొండాపూర్ : ఎండకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చడానికి గొల్లపల్లి గ్రామంలో యువత ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గడీల శ్రీనివాస్ గౌడ్ శనివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ తో పాటు బంటు నర్సింలు ,వీరారెడ్డి వార్డు సభ్యులు గోసుల శ్రీకాంత్ ,గ్రామ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలలో అభివృద్దిని పరుగులు పెట్టించండి

**అతి త్వరలో 75 కోట్ల రూపాయల అభివృద్ది పనులకు శంకుస్థాపన - ఎమ్మెల్యే**



ప్రజాపక్షం / పటాన్‌చెరు :నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఏర్పాటైన మున్సిపాలిటీలో అభివృద్ధి ని పరుగులు పెట్టించాలని,ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు రూపకల్పన చేయాలని మున్సిపల్ చైర్మెన్లు కమీషనర్లను పటాన్చెరు గూడెం మహిపాల్‌రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు మున్సిపాలిటీలకు 15 కోట్ల రూపాయాల చొప్పున 75 కోట్ల రూపాయలు కావడంతో పాటు టెండర్ల ప్రక్రియ సైతం పూర్తి కావచ్చిందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలో ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా ప్రతి వార్డులో అభివృద్ధి పనులకుశ్రీకారం చుట్టాలని కోరారు. అతి త్వరలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు.. ప్రజలకు ఇబ్బంది కలగకుండా వంద శాతం పన్నులు వసూలు చేయాలని కోరారు. మున్సిపల్‌పరిధిలోని ప్రతి వార్డులో పాటు ముఖ్య కేంద్రాల్లో తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కమీషనర్లను ఆదేశించారు. అభివృద్ధి పనుల రూపకల్పన నిధుల కేటాయింపులు ఖర్చుల్లో పూర్తి పారదర్శకత అవలంబించాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్లు కుమార్ గౌడ్ ,జనార్ధన్, సుష్మ, ప్రమీల, సుమలత, కమీషనర్లు దశరత్, వెంకటరామయ్య, తిరుపతి, అజయ్‌రెడ్డి, వెంకట కిషన్ వైస్ చైర్మన్లు సంధ్య గోవర్ధన్ రెడ్డి, మహేందర్‌గౌడ్, హరీష్‌రెడ్డి, డీఈఓ వెంకటరమణ, కౌన్సిలర్ అంతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్మనీలో ఉద్యోగావకాశాలు ,యువతకు స్వర్ణావకాశం



ప్రజాపక్షం /సంగారెడ్డి :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక ,ఉపాధి శిక్షణ ,ఫ్యాక్టరీ శాఖ పరిధిలో పనిచేస్తున్న తెలంగాణ ఓవర్సీస్ మాన్ పవర్ కంపెని లిమిటెడ్ రిజిస్టర్ రిక్రూట్మెంట్ ఏజన్సీ ద్వారా రాష్ట్రానికి చెందిన అర్హత కలిగిన నైపుణ్యంతో కూడిన ,అర్ధ నైపుణ్య కార్మికులకు విదేశీ ఉద్యోగావకాశాలు కల్పించడానికి నియామక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాది అదికారి నిర్మల శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. టామ్ కామ్ గల్ఫ్ దేశాలతో పాటు ఆస్ట్రేలియా ,కెనడా, జర్మనీ ,హంగేరీ , జపాన్ , పోలాండ్ ,గ్రీస్ , రోమేనియా , యుఏఈ , సౌదీ అరేబియా, యుకె , తదితర దేశాల్లో ప్రభుత్వ , ప్రైవేట్ నమోదిత సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పరచుకున్నదని తెలిపారు. ప్రస్తుతం జర్మనీలో ఎలక్ట్రిషియన్ ఉద్యోగాలకు అవకాశాలు ఉన్నాయని ఎలక్ట్రిషియన్ ట్రేడ్‌లో ఐటిఐ అర్హతతో పాటు కనీసం 2 సంవత్సరాల అనుభవం కలిగి 19 నుండి 30 సంవత్సరాల మద్య వయస్సు గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మిగిత వివరాలకు 9 సంప్రదించవచ్చని పేర్కొన్నారు. అద్యర్యంలో ఈ నెల 7న గవర్నమెంట్ ఐటిఐ కాలేజ్ ,పటాన్‌చెరు, బీరంగూడ, కమాన్ సమీపంలో గల అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు

# కెసిఆర్ గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడి



పజాపక్షం / రాంచంద్రాపురం : ప్రతిపక్ష నేత తెలంగాణ రాష్ట్రాన్ని సాదించిన ఉద్యమ నాయకులు ,మాజీ ముఖ్యమంత్రి ,గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ,మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి పక్ష నేత క్యాంపు కార్యాలయంపై దాడి చేయడం కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యానికి నిదర్శనమని అన్నారు. గజ్వేల్ పోలీస్ స్టేషన్ కొద్ది దూరంలోనే ఈ దాడి జరగడం రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చూపిస్తోందని తెలిపారు. పట్టపగలు, అక్రమంగా క్యాంపు కార్యాలయంలోకి చొరబడి ఫర్నిచర్ ధ్వంసం చేయడం కార్యాలయం సిబ్బందిని బెదిరించడం, దాడులకు , పాల్పడటం ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే చర్య అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాదింపుతో ఇలాంటి ఘటనలు ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకులు భద్రతను కాపాడిల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని వెంటనే ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని బాద్యులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చట్టం , శాంతిభద్రతలను పరిరక్షించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఇలాంటి దాడులను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు పార్టీ ఎల్లప్పుడు పోరాటం చేస్తుందని ఆదర్శ్ రెడ్డి స్పష్టం చేశారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ వేగవంతం



ప్రజాపక్షం / సంగారెడ్డి : ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపటుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు ఎన్నికల అధికారులతో ఎస్ఐఆర్ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఏలు) నియామకం చేట్టాలని ,ప్రధాన రాజకీయ పార్టీలు తమ ప్రతినిధులను నియమించి ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. పెండింగ్ దరఖాస్తులు ,డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీ ,(డీఎస్ఈ) అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరత గతిన పరిష్కరించాలని ఆదేశించారు. బిఎల్ఓలకు కార్డులు తప్పని సరిగా ఉండాలని పేర్కొన్నారు. మ్యాపింగ్ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించి ఓటర్ల జాబితా సవరణలో ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా అన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు ,ఈఆర్ఓ అంబదాస్, రాజేశ్వర్ ,, సంగారెడ్డి తహసీల్దార్ జయరాం, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల విమర్శలు వారి అభద్రతా భావానికి నిదర్శనం

ప్రజాపక్షం/మంగపేట :తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క పూజారి రమేష్ కుమారునికి కాలు విరిగిన ఘటనలో పూజారి సిద్ధబోయిన రమేష్ కుటుంబాన్ని మానవతా దృక్పథంతో పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పై కాంగ్రెస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని ములుగు జిల్లా బిఆర్ఎస్ మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి మండి పడ్డారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకుల తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు మానవత్వం లేని రాజకీయం మేడారం జాతరలో పనుల లోపం కారణంగా ఒక పసి వాడి కాలు విరిగి అంగవైకల్యం ఏర్పడితే, పుట్టెడు దుఃఖంలో ఉన్న పూజారి సిద్ధబోయిన రమేష్ కుటుంబాన్ని లక్ష్మణ్ బాబు పరామర్శించారని ఆమె తెలిపారు ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తే, దానిని కూడా కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేయడం సిగ్గుచేటని విమర్శించారు ప్రజల మనిషి లక్ష్మణ్ బాబు జిల్లాలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ నిరుపేదలకు, ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సాయం అందిస్తూ లక్ష్మణ్ బాబు ప్రజలతో మమేకమవుతున్నారని కొనియాడారు. వారి సేవా కార్యక్రమాలు చూసి కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని ధనలక్ష్మి అన్నారు లక్ష్మణ్ బాబు సుడిగాలి పర్యటనలు ప్రజల్లో ఆయనకు పెరుగుతున్న ఆదరణ చూసి ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పడిపోతుందనే భయం ఆ పార్టీ నాయకుల్లో మొదలైందని ధనలక్ష్మి ఎద్దేవా చేశారు అభివృద్ధి ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టకుండా, కేవలం విమర్శల కోసమే విమర్శలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని కొమురం ధనలక్ష్మి కాంగ్రెస్ నాయకులని హెచ్చరించారు.

## మేడారం ఘటన బాధాకరం

ప్రజాపక్షం/మంగపేట :తాడ్వాయి మండలం సమ్మక్క సారక్క మేడారంలో జరిగిన బాలుడిపై సంఘటన హృదయ విచారకరం మేడారం పూజారి సిద్దబోయిన రమేష్ కుమారుడు వివన్ కుటుంబాన్ని పరామర్శించి ఆసుపత్రి ఖర్చుల బాధ్యత తీసుకున్న తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దణసరి అనసూయ సీతక్క సేవాభావం ప్రజలందరికీ స్పష్టంగా కనిపించిందని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. మేడారంలో జరిగిన ఘటన విషయంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తెలంగాణాలో అధికారాన్ని కోల్పోయిన తరువాత అసహనం, అసూయతో వాస్తవాలను వక్రీకరించి మాట్లాడుతున్న రాష్ట్ర రెడ్కో మాజీ చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవి, బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. మీరు పదేళ్ల ఉండా లేక ఇప్పుడు ఇతరుల కృషిని చూసి విమర్శించడం మాత్రమే మీ రాజకీయంగా మిగిలిన మార్గమా మేడారం అభివృద్ధి నేడు దేశం దాటి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఈ స్థాయికి తీసుకువచ్చిన రాష్ట్ర మంత్రి సీతక్క పై అసత్య ఆరోపణలు చేయడం ప్రజల అవగాహనను అవమానించడం వంటిది. కాబట్టి అసత్య ప్రచారం వ్యక్తిగత విమర్శలు మానుకుని బాధ్యతాయుతంగా మాట్లాడండి తెలంగాణ రాష్ట్ర ప్రజలు అభివృద్దే ధ్యేయంగా పని చేయండి చిల్లర రాజకీయాలు మాని అభివృద్ధి లో బాగా స్వాములు కాండీ అని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు కోరారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

ప్రజాపక్షం/గణపురం:శనివారం భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండల కేంద్రం లోని కొత్తపల్లి మార్కెట్ యార్డులో మార్క్ఫెడ్ సౌజన్యంతో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని పంటను విక్రయించాలని,రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. మొక్కజొన్నకు క్వింటాలుకు కనీస మద్దతు ధరగా రూపాయలు 2400 చెల్లిస్తూ రైతులకు చెల్లింపులు తక్షణమే జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు నిరంతరం కొనసాగించాలని మార్కెట్ యార్డులో తార్పాలింగ్ కవర్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట ఆయా మండలాల సంబంధిత అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుతోజ్ కిష్టయ్య, వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, ఉప సర్పంచ్ ఒరుగంటి కృష్ణ గౌడ్, స్థానిక ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.